నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
గురువారం
14 ఆగస్టు,2025

## దెందులూరు ఎమ్మెల్యే బోకేను అందించినన గాలాయ గూడెం బ్యాంక్ అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు

**దెందులూరు ఆగస్టు 13 నవభూమి :** దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గాలాయగూడెం సహకార సంఘం బ్యాంకు ను జనసేనకు కేటాయించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు, గాలాయగూడెం గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు ను పభుత్వం గాలాయగూడెంసహకార సంఘం బ్యాంకు సొసైటీ అధ్యక్షులుగా నియమించింది, వీరు తోపాటు గాలాయిగూడెం సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్లుగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ ను మరో డైరెక్టర్ అక్కినేని కుచేంద్రులను నియమించింది. ఈ సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేసి తనను ఎంపిక చేసినందుకు జనసేన పార్టీకి, కూటమి సభ్యులకు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి జనసేన భాజపా నాయకులు నూతన సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షుడిగా ఎంపికైన పూజారి వెంకటరత్నం నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్, టిడిపి నాయకులు పూజారి రాజశేఖర్, పూజారి ఠాగూర్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఏనుగు రామకృష్ణ, సానిగూడెం గ్రామం మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు, మేకా నాగన్న టీడీపీ జనసేన భాజపా నాయకులు ఉన్నారు



## సోమవరప్పు పాడులో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి కొడాలి అనురాధ





**దెందులూరు ఆగస్టు 13 నవభూమి :** ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా తప్పనిసరిగా ఇంటింటి కి తిరిగి చెత్త సేకరణ చేయాలని పంచాయతీ కార్యదర్శులు చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించవద్దని ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి కొడాలి అనురాధ అన్నారు. బుధవారం దెందులూరు మండలం సోమవరపుపాడు గ్రామపంచాయతీ పరిధిలో సోమవరపాడు పంచాయతీ కార్యదర్శి పెదప్రోలు ఆదిలక్ష్మితో కలిసి ఇంటింటి చేత్తా సేకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి కొడాలి అనురాధ మాట్లాడుతూ తడి చెత్తా పోడి చెత్తా లను వేరువేరుగా సేకరించాలని అన్నారు అనంతరం సోమవరపు పాడు గ్రామంలోని చెత్త సంపద కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆదిలక్ష్మికి పలు సూచనలు చేశారు

## అన్నదాత సుఖీభవ కృతజ్ఞత ట్రాక్టర్స్ ర్యాలీ విజయవంతం



**ఉప్పలగుప్తం (నవభూమి):** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజవర్గం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అన్నదాత సుఖీభవ ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృతజ్ఞత ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా ఉప్పలగుప్తం సొసైటీ అధ్యక్షులు చిక్కం ఉమేష్ ఆధ్వర్యంలో ట్రాక్టర్స్ ఏర్పాటుచేసి జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు అనంతరం రైతులు ,కుటమి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ పవన్ కళ్యాణ్ కి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగేల నానాజీ, నీటి సంఘం ప్రెసిడెంట్ నల్ల సత్యనారాయణ, చిక్కం పెద్దబ్బులు,చిక్కం భీముడు, సొసైటీ డైరెక్టర్ బొంతు లక్ష్మీనారాయణ, నీటి సంఘం డైరెక్టర్ నాగులపల్లి ఆఫీస్,పేయ్యల దుర్గారావు, నీటి సంఘం డైరెక్టర్ పేయ్యల చిట్టిబాబు,గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం కాసు, రవణం మధు, నాగులపల్లి పాపయ్య రాజు, చిక్కం దుర్గారావు,మధుర ప్రతాప్, కోడి శివ, గ్రామ ప్రధాన కార్యదర్శి చిల్లా నాగరాజు,నవంద్రుశ్రీను,బూత్ కన్వీనర్ గేద్దం మోహన్, కుంచె రాజేష్, మధుర శ్రీను, గాలి దేవర రాంబాబు, చిక్కం సతీష్, నిమ్మకాయల సతీష్, తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం-రైతు పక్షపాతి అనేందుకు అన్నదాత సుఖీభవ

### ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం ఆగస్టు13 నవభూమి ప్రతినిధి:**కూటమి ప్రభుత్వం రైతులు పక్షపాతి అనేందుకు నిదర్శనం అన్నదాత సుఖీభవ కార్యక్రమం అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు అమలాపురం పేరూరు వై జంక్షన్ వద్ద అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు . వందట్రాక్టర్లుతో చేపట్టిన రైతు కృతజ్ఞతార్యాలి భట్న విల్లి వై జంక్షన్ వరకు పట్టణంగుండా సాగిందీ. అనంతరం మోడి చంద్రబాబు నాయుడు పవణ్ కళ్యాణ్ పొటోలకు పాలాభిషేకం చేసారు. ఈర్యాలీలో ఆముడా చైర్మ్ న్ అల్లాడ స్వామినాయుడు? మెట్ల రమణబాబు మట్టా మహలక్ష్మి అధికార జయలక్ష్మి కూటమి నాయకులు నల్లా శ్రీధర్ లింగోలు పండు కంకటాల రాంబాబు మట్టా మహాలక్ష్మి కంచిపల్లి అబ్బులు. సత్తి వెంకట రత్నం ముత్తాబత్తుల వెంకట రమణ పెద్దిరెడ్డి సత్యనారాయణ ఇసుకపట్ల రఘుబాబు అరిగెల నానాజీ పరమట చిట్టిబాబు పడాల నానాజీ బుడితి చిట్టిబాబు చిక్కం సూర్య మోహన్ యాళ్ల సతీష్ బొర్రా ఈశ్వర రావు వేగిరాజు వెంకట రాజు సాధనాలచిన సత్యనారాయణ బండారు వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు .





### ప్రతిసారి చంద్రబాబు హామీలు ఇస్తారు

# ప్రజలను మోసం చేస్తారు

◆ మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్



**అనంతపురం ఆగస్టు 13 నవభూమి బ్యూరో :**శ్రీ సత్య సాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం....సోమందేపల్లి మండలం బ్రహ్మసముద్రం, చల్లపల్లి, నడింపల్లి పంచాయతీలలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జ్ ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు.బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమానికి అడుగడుగున్న అపూర్వ ఆదరణ లభించింది.సూపర్ సిక్స్ పథకాలంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్ర బాబు, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులకు ఏ ఒక్క పంటకు నష్టపరిహారం చెల్లించలేని చేతకాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు..ఇక నిన్నటి రోజు చూస్తే పులివెందుల ఉప ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, ఇంటి నుంచి బయటికి రానివ్వకుండా పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రతి ఒక్కరి ఓటు టిడిపి దుండగులే రిగ్గింగ్ చేసుకోవడం జరిగిందని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు.మంత్రి సవిత అవినీతికి అంతేలేకుండా పోయింది. మంత్రి సవిత కూటమి ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు తాము భయపడే ప్రసక్తి లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలపై నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవలేదని రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐదేళ్లలో ప్రజలకు డిబిటి ద్వారా లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం కూని అయిందన్నారు.ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండలం ప్రజాప్రతినిధులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బ్రహ్మసముద్రం, చల్లపల్లి,నడింపల్లి, పంచాయతీల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

### ఏపీ ఆర్థిక సంక్షోభ స్థితిలో ఉన్నా కూటమిప్రభుత్వంలో

# పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం

◆ రూ.1.30 కోట్ల పెండింగ్ బిల్లులను పుట్టపర్తికి మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

◆ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంతపురం ఆగస్టు 13 నవభూమి బ్యూరో :**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆర్థికంగా ఆదుకొంటోందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉపాధి హామీ అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి అధికారులు ఉపాధి సిబ్బంది తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయిందని అన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో దిగ్విజయంగా కొనసాగిస్తుందని తెలిపారు.2014 నుంచి 2022 వరకు పుట్టపర్తి నియోజవర్గంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిలిచిపోయిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1కోటి 30 లక్షల 65 వేలు నిధులను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన మంచి తీర్పుతో అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో చేపట్టినట్లు గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో దశల వారీగా పేదలకు ఇస్తున్న రూ.3000 పెన్షన్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకేసారి రూ.4వేలకు పెంపు చేయడంతో రాష్ట్రంలో ఒకేరోజు రూ4400 కోట్లు 65లక్షల కుటుంబాలకు సూర్యస్తమంలోపు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా రూ 8700 కోట్లు చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ప్రభుత్వం జమ చేసినట్లు గుర్తు చేశారు. అదే విధంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మందికి పైగా రైతులకు రూ.2,342.92 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 44 వేల మంది రైతులకు రూ.30 కోట్లకు పైగా అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ,కూటమి ప్రభుత్వాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో దూర దృష్టితో మంచి ఆలోచన చేసి కష్టాల్లో ఉన్న ప్రతిఒక్కరిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో వైసీపీ ప్రభుత్వంలో నిలిచిపోయిన పెండింగ్ బిల్లులను మంజూరు చేశారని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజవర్గంలో నిలిచిపోయిన రూ. 1.30 కోట్ల నిధులు మంజూరు చేసి ప్రజలను ఆదుకున్నారని తెలిపారు. ఎన్నో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుపెట్టుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్యం సంస్థ అధికారులు సిబ్బంది పలువురు రైతులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మహిళా నేత తుల్జాపూర్ స్వప్నకు పెద్దపీట

◆ బీసీ మహిళకు ఉన్నత పదవి

◆ అనంతపురం నగరంలో కూటమి శ్రేణులు సంబరాలు

◆ రాష్ట్ర చైర్మన్ స్వప్న నివాసం వద్ద భారీ సందడి



**అనంతపురం ఆగస్టు 13 నవభూమి బ్యూరో :** తెలుగుదేశం పార్టీలో గత 15 సంవత్సరాల నుంచి టిడిపి మహిళ నాయకురాలుగా ఉన్న తుల్జాపూర్ స్వప్నకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. అనంతపురం నగరానికి చెందిన టి స్వప్న తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తోంది. 2014 నుంచి టిడిపిలో చురుకైన నాయకురాలిగా ఉంటూ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ ఉన్నారు. 2019 నుండి 2024 వరకు వైసిపి ప్రభుత్వంలో వైసిపి పార్టీ అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నగరంలో ధర్నాలు, ఆందోళనలు చేస్తూ నిరసనలు చేస్తూ వైసిపి ప్రభుత్వాన్ని 2019 నుంచి 2024 వరకు వైసిపి విధానాలను వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఉన్న వంగలపూడి అనిత తుల్జాపూర్ స్వప్న పార్టీకి అందించిన సేవలను గుర్తించి స్వప్నకు టిడిపి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శిగా టిడిపి అధిష్టానం నియమించింది. అప్పటినుంచి స్వప్న తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తుల్జాపూర్ స్వప్నకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీర శైవ లింగాయత ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్గా నియమించారు. అనంతపురం నియోజవర్గానికి చెందిన తుల్జాపూర్ స్వప్న బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ. బీసీ మహిళా నేత టి స్వప్నకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయడంతో కూటమి ప్రభుత్వ శ్రేణులు నగరంలో సంబరాలు జరుపుకున్నారు. నగరంలోని మూడో రోడ్డులో ఆమె నివాసం వద్ద బాణా సంచా పేల్చుతూ స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. నగరంలోని టిడిపి నాయకులు ,కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తలు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. టి స్వప్న కు పలువురు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తుల్జాపూర్ స్వప్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు నా సేవలను గుర్తించి రాష్ట్ర చైర్మన్గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హెూంమంత్రి వంగలపూడి అనిత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఇచ్చిన బాధ్యత పార్టీ ప్రజల సహకారంతో సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. అనంతపురం జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు కూటమి ప్రభుత్వ నేతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం





**దెందులూరు ఆగస్టు 13 నవభూమి :** 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా "హర్ ఘర్ తిరంగా " కార్యక్రమంలో ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (%ణవీఘా% )వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ, బహుమతి ప్రధానం, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండూరులో బ్యాంక్ అధ్యక్షుడిగా శివమణి గౌడ్ ప్రమాణ స్వీకారం





**దెందులూరు ఆగస్టు 13 నవభూమి :** దెందులూరు శాసన సభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ ఆశీస్సులతో ముండూరు సొసైటీ బ్యాంకు సొసైటీ అధ్యక్షులుగా టిడిపి ముఖ్య నాయకులు కొనకళ్ల శివమణి గౌడ్, డైరెక్టర్లుగా రాజారావు, నాగరాజు ప్రమాణ స్వీకారం చేశారు . బుధవారం పెదవేగి మండలం మండూరు నూతన సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా ఎంపికైన వేగివాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ల శివమణి గౌడ్ డైరెక్టర్లతో కలిసి ముండూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ కొనకళ్ళ శివమణి సొసైటీ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, పెదవేగి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్ కుమార్, టిడిపి సీన నాయకులు పెదవేగి బ్యాంక్ అధ్యక్షులు తాత సత్యనారాయణ, తాళ్ల గోకవరం గ్రామ సర్పంచ్ నెక్కలపూడి సురేష్ బాబు , మద్దాల దయానంద రాజు, ఏనుగు రామకృష్ణ, బండారి బుజ్జి గోపాల్,పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో బ్యాంకు అధ్యక్షులుగా కొనకళ్ల శివమణి గౌడ్ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు నూతన బ్యాంక్ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న శివమణీ గౌడ్ కి బొకేను పూలదండలను అందించి ఘనంగా సన్మానించారుల

## స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహా ఆవిష్కరణ



**దెందులూరు ఆగస్టు 13 నవభూమి :** తెలంగాణ అశ్వారపేట నియోజకవర్గం దమ్ముపేట మండలం నాచారం గ్రామంలో విశ్వ విఖ్యాత నటసర్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో వారి తనయుడు నందమూరి రామకృష్ణ ,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ,టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం తో కలిసి దెందులూరు శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు

## ఏపీ లింగాయత్ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ టి. స్వప్నకు సన్మానం

**అనంతపురం ఆగస్టు 13 నవభూమి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లింగాయత్ సంక్షేమ అభివృద్ధి సంఘం కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన తుల్జాపూర్ స్వప్న ని పుష్పగుచ్చం తో సన్మానించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘం నాయకులు వి. లక్ష్మీనారాయణ, డి సుధాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ శివ శంకరయ్య, రవికుమార్, నాగిరెడ్డి, పర్వత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంత ఇంటి కలను సాకారం చేయాలి కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం ఆగస్టు 13 నవభూమి ప్రతినిధి:** పేదల ఇంటికి భరోసాగా గృహ నిర్మాణ సంస్థ నిలిచి సొంత ఇంటి కలను సాకారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గృహ నిర్మాణ సంస్థ ఇంజ నీర్లను ఆదేశించారు. బుధవారం అమలాపురం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి గృహ నిర్మాణాల పురోగతు లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు జిల్లాలో మొత్తం 41,366 గృహాలు మంజూరు కాగా వీటిలో 19,796 గృహాల నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. వీటిలో మిగిలిన గృహాలలో ఈ నెలాఖరు నాటికి 1,150 గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశిం చారు. భీమ్ ల స్థాయిలో ఉన్న 12,571 గృహాల నిర్మా ణాల ను డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని. రాష్ట్రానికి నూతనంగా 3 లక్షల గృహాలు మంజూరు కాగా వీటిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు 9,155 గృహాలను కేటాయించారని అందు లో ఇప్పటి వరకు 7241 గృహాల నిర్మాణాలు ప్రారం భించబడి గృహ నిర్మాణాల పురోగతిలో కోనసీమ జిల్లా రెండో స్థానం లో నిలిచిం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఇండ్లు పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో 3, పట్టణ ప్రాం తాలలో రెండు సెంట్లు భూమిని కేటాయించడం జరుగు తుంద న్నారు. పి ఎం ఏ వై 2.0 కింద బిపిఎల్ కుటుంబాలు ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పూర్వపు లబ్ధి పొంది ఉండకుండా ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ పిడి నరసిం హారావు ,ఈఈ లు, డి ఈ లు ఏఈలు తదిత రులు పాల్గొన్నారు

# జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం



**దెందులూరు ఆగస్టు 13 నవభూమి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమములో కాకినాడ, కోనసీమ, ఏలూరు మరియు ఈస్ట్ గోదావరి జిల్లాలలో %×జుజ% మరియు ఏ.ఆర్.టి కేంద్రములలో పని చేస్తున్న కౌన్సెలర్స్ కు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల బాగస్వాములను గుర్తించుట మరియు రక్త పరీక్షల నిర్వహణ అనే అంశముపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమము నిర్వహించుట జరిగినది. ఈ కార్యకరమమును డా. భరత్ లక్ష్మీ, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు పాల్గొని హెచ్.ఐ.వి పరీక్షల శాతం పెంచాలని, ప్రతీ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుని నుండి నలుగురి బాగస్వాములను గుర్తించి, వారికి హెచ్.ఐ.వి పరీక్షలు నిర్వహించి, వారి నుండి వేరొకరికి హెచ్.ఐ.వి వ్యాధి శోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమములో డా. ఐ. ప్రభాకర రావు, జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టీబీ అధికారికాకినాడ, ఆదిలింగం గంటల, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్, ఏ.హరినాధకుమార్, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్, శ్రీ. జాన్ ప్రోగ్రామ్ కొ-ఆర్డినేటర్, వి.హెచ్.ఎస్ మరియు దిశ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా సురేంద్ర



**అమలాపురం ఆగస్టు 13నవభూమి:** ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా రాజోలు ఆంధ్రప్రభ రిపోర్టర్ కె. సురేంద్ర కుమార్ నియమితులయ్యారు. ఆయన గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా పని చేశారు. ప్రస్తుతం రాజోలు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయనకు ఈపదవి లభించేందుకు కృషి చేసిన యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వాతి ప్రసాద్, అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు మందేల ప్రసాద్(బాబి) కి కృతజ్ఞతలు తెలిపారు. సురేంద్ర కుమార్ నియామకం పట్ల రాజోలు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రిక్ మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించండి



**అనంతపురం ఆగస్టు 13 నవభూమి:**స్థానిక అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములోని ప్రధాన సమావేశ భవనంలో అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన మొదటి (ప్రణాళిక ,ఆర్థిక) స్థాయి సంఘ, రెండవ (గ్రామీణాభివృద్ధి స్థాయి సంఘం) స్థాయి సంఘ, నాలగవ (విద్యా, వైద్యం) స్థాయి మరియు ఏడవ (పనులు) స్థాయి సంఘములు, అలాగే జిల్లా పరిషత్ సంబంధిత అధ్యక్షుల వారి అధ్యక్షతన 3వ (వ్యవసాయము) స్థాయి సంఘ, 6వ (సాంఘిక సంక్షేమం) స్థాయి సంఘ మరియు 5వ స్థాయి సంఘం (స్త్రీ సంక్షేమం) సమావేశములు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు ప్రగతి నివేదికలు వారి శాఖ ద్వారా జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను స్థాయా సంఘ సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా వ్యవసాయ, విద్యా శాఖలపై కూలంకషంగా చర్చించారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ దృష్ట్యా ఆర్.బి. కె లలో ఎరువుల పంపిణీ కొరకు ముందస్తు ప్రణాళిక లేకుండా కొందరు అధికారులు ఎరువుల ఇండెంట్ పెట్టలేదని గౌరవ సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. అలాగే అన్నదాత సుఖీభవ - పి.యం.కిసాన్ పథకం కింద కేంద్రం ఇచ్చే పి.యం.కిసాన్ నిధులు మాత్రమే రైతులకు జమ అవుతున్నాయి కానీ రాష్ట్రం అందించే వాటా డబ్బులు రైతులకు జమకావడం లేదని సభ దృష్టికి తెచ్చారు. అర్హుల జాబితాను మాకు ఇస్తే క్షేత్ర స్థాయిలో ప్రజలకు సమాచారం చేరవేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలాగా చూస్తామని గౌరవ సభ్యులు తెలియజేశారు. గౌరవ సభ్యులు సభ దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను చైర్ పర్సన్ ఆదేశించారు. ఈ సమావేశాలలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి జి.శివశంకర్ , ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.వెంకట సుబ్బయ్య , సంబంధిత స్థాయా సంఘాలలోని జెడ్.పి.టి.సి.సభ్యులు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న మాజీ సైనికులు

**బాపట్ల - నవభూమి :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలో మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు,మాజీ సైనికులు పాల్గొన్నారు.బాపట్ల కలెక్టర్ కార్యాలయం నుంచి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాటు అధికారులు,ఉద్యోగస్తులు, మాజీ సైనికులు,వివిధ రకాల పార్టీల నాయకులతో కలిసి పాల్గొని దేశ భక్తిని చాటుతూ ర్యాలీలో పాల్గొన్నారు.దేశ ఐక్యతను చాటారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి,రాష్ట్ర కమిటి సలహాదారులు సుంకర శేషగిరి రావు,బాపట్ల జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్,జాయింట్ సెక్రటరీ పీటా సారధి,సీనియర్ మాజీ సైనికులు కె.ఆంజనేయులు,పసుపులేటి ప్రసాద్,పి.రాధాకృష్ణ మూర్తి,తాడివాక రుక్మధరరావు తదితుర మాజీ సైనికులు పాల్గొన్నారు.



# అమరం..అమరం వీరి ప్రేమ అమరం

◆ విరబూసిన కమల స్నేహం ◆ నాకు నీవు..నీకు నేను ◆ కలిసుందాం...రా! ◆ మనసంతా మీరే!!

**మేసా దేవిడ్, రీజినల్ కో ఆర్డినేటర్**

**ఆదోని,ఆగష్టు 13(నవభూమి ప్రతినిధి):** రాజకీయాల్లో శాశ్వత మిత్రులు..శాశ్వత శత్రువులు ఉండరన్నది నానుడి. ఇప్పుడెందుకు గుర్తుకొస్తుంది ఈ నానుడి? వాడిన కమలనాథుల మధ్య స్నేహం విరబూసింది గనుక! ఎవరు కమలనాధులు? ఇంకెవరు? ఒకరు ఆదోని బీజేపీ ఎంఎల్ఏ పార్థసారథి మరొకరు బీజేపీ రాష్ట్ర నాయకులు బి.పురుషోత్తమ రెడ్డి!! మొన్నటి వరకు వారిద్దరి మధ్య స్నేహం రైలు పట్టాలు లాంటిది. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా వారి మధ్య స్నేహం కలవలేదు. ఈ నేపథ్యంలోనే నవభూమి ప్రతినిధి మేసా దేవిడ్ వారిద్దరిమీద దృష్టి సారించి అందిస్తున్న వార్త కథనమిది. వాస్తవానికి వారిద్దరి మధ్య వ్యక్తిగతంగా ఎటువంటి కక్షలు..కార్పణ్యాలు లేకపోయినా ఎందుకనో వారిద్దరి మధ్య ఉన్న కమల స్నేహానికి బురద అంటుకుంది. ఇంతకూ ఏమిటా బురద? ఎగోయిజం అనే బురద!! ఎవరంటించారు? ఎవరికి అంటించారు? ఆదోని ఎంఎల్ఏకు ఎగోయిజం అనే దురద ఎక్కువన్నది అందరికీ ఎరుక. ఈ నేపథ్యంలోనే ఎంఎల్ఏ పార్థసారథి తనకున్న ఎగోయిజమనే దురదను కాస్త బీజేపీ రాష్ట్ర నాయకులు బి.పురుషోత్తమ రెడ్డికి అంటించాడు. ఆయన దురద ఈయనకు బురదలా అంటుకుంది. ఐతే కమలం బురదలో ఉన్నా కమలం కమలమే కదా? కమలం లాంటి కల్మషం లేని బి.పురుషోత్తమ రెడ్డి కి ఎక్కడో చివుక్కుమంది. తను కూడా పార్థసారథికి ఇక గోక్కుంటే కూడా వదలని దురదను అంటించడానికి కాలం కోసం ఎదురు చూడసాగాడు. కాదు కాదు అవకాశం కోసం ఎదురు చూడసాగాడు. ఛ...అదీనూ కాదు ఏకంగా అవకాశాన్నే సృష్టించాడు బి.పురుషోత్తమ రెడ్డి! ఎంతయినా వకీల్‌సాబ్ బుర్ర కదా? అవకాశం రానే వచ్చింది. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు పుడతాడు అనే రీతిలో వకీల్‌సాబ్‌కు ఒక అవకాశం కలిసొచ్చింది. ధణాపురం అనే గ్రామసభలో ఎంఎల్ఏ పార్థసారథి ఆ గ్రామ సర్పంచ్ మరియు ఎస్.సీ. సామాజిక వర్గానికి చెందిన చంద్రశేఖర్‌ను అవమానపరిచే రీతిలో సంబోధించారు. ఇక అంతే! ఎంఎల్ఏ పార్థసారథికి వ్యతిరేకంగా దళిత లోకం భగ్గుమంది. ర్యాలీ.. నిరసనలు..ధర్నాలు. ఎంఎల్ఏ మీద పోలీసు కేసు ఇచ్చినా నమోదు చేయని పోలీసులు. ఎస్సీ కేసు ఎంఎల్ఏ మీద ఎందుకు నమోదు చేయరంటూ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు. ఈ నేపథ్యంలోనే సర్పంచ్





చంద్రశేకర్, కొందరు దళిత నాయకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది అయినబి.పురుషోత్తమ రెడ్డి వద్దకు వెళ్లి కలిశారు. ఇంకేముంది అందివచ్చిన అవకాశాన్ని వకీల్‌సాబ్ వదులుకుంటారా? ముందు నేను ప్లీడర్‌ను..తర్వాత లీడర్‌నంటూ తన బీజేపీ పార్టీకి చెందిన ఎంఎల్ఏ పార్థసారథిపైనే హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయించారు. విచారణ అనంతరం పిటిషన్ పక్కకు పెడుతూ జిల్లా స్థాయిలో ఎస్.సీ.ఎస్.టీ. కోర్టును ముందుగా ఆశ్రయించాల్సిందిగా హైకోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. ఐతే సదరు న్యాయమూర్తి నిర్ణయాన్నిసవాల్ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలోనే క్రమశిక్షణ గల బీజేపీలో ఇద్దరు నాయకుల మధ్య తలెత్తిన వివాదం పత్రికలకు ఎక్కి రచ్చ రచ్చ .. చర్చ చర్చ జరుగుతుండటంతో బీజేపీ అధినాయకులకు ఏమి చేయాలో పాలుపోలేదు. కాగా పార్టీని కిందిస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు గాను "సారథ్యం" అనే పేరిట ప్రచారాన్ని రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కడప నుండి శ్రీకారం చుట్టిన విషయం అందరికీ విధితమే. రాష్ట్ర వ్యాప్త పర్యటన లో భాగంగా ఇటీవల ఆయనకు కర్నూలుకు రావడం జరిగింది. పార్థసారథి, బి.పురుషోత్తమ రెడ్డిల పుక్కిటి పురాణం అధిష్టానానికి తలనొప్పిగా మారి పార్టీకి బప్పి కడుతుంటే పార్టీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ చొరవ చూపారు. వకీల్‌సాబ్‌తో ఒంటరిగా మాట్లాడారు. ఎంఎల్ఏ పార్థ పార్టీ పట్ల, నాయకుల పట్ల చూపుతున్న వ్యవహార శ్కెలిని కడిగిపడేసారు. కూలంకషంగా వివరించారు. మధ్యవర్థిత్వం నడపమని టీ.జీ. వెంకటేష్‌కు పార్టీ అధ్యక్షుడు సూచించారు. చివరకు టీజీ వెంకటేష్ ఎంఎల్ఏను, వకీల్‌సాబ్‌ను జిల్లా పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ పార్టీ అధ్యక్షులు, తదితరుల మధ్య ఒక శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండుతున్న పురుషోత్తమ రెడ్డి గుండె పార్థసారథి మీద ఒక్కసారిగా భగ్గుమంది. ఎంఎల్ఏ పార్థసారథి కూడా కౌంటర్ ఇవ్వసాగాడు. తన మీద ఎస్.సీ. కేసు నమోదు చేయాలన్న దళితుల ఆందోళనల తీవ్రత వెనుక పురుషోత్తమ రెడ్డి ఉండటం నిజం కాదా? అని ప్రశ్నించారు. తాను ముందు ప్లీడర్‌నని తర్వాతనే లీడర్‌నని పురుషోత్తమ రెడ్డి తన మాటలతో ఎన్‌కౌంటర్ చేశారు. ఇలా వారిద్దరి మధ్య కౌంటర్..ఎన్ కౌంటర్‌లో మాటల తూటాలు పేలుతుంటే తెల్లారితే ఎక్కడ పత్రికల్లో "పెన్" కౌంటర్లు జరుగుతాయోనని గ్రహించిన పెద్దలు సమావేశంలోవారిద్దరిని సముదాయించారు. చివరకు ఎంఎల్ఏ పార్థసారథి మాట్లాడుతూ తన వ్యవహార శ్కెలి బాధ పెట్టివుంటే మన్నించమని, ఇక గతం మరచిపోయి పార్టీకి కలసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. బి.పురుషోత్తమ రెడ్డి కూడా మాట్లాడుతూ తనకు కూడా ఎంఎల్ఏ మీద వ్యక్తిగతంగా ఏమి లేదని ఇక "కలిసుందాం..రా" అంటూ ఆలింగనం చేసుకున్నారు. తెల్లారితే ఎమ్మిగనూరు పట్టణంలో తిరంగా ర్యాలీ.. పార్థసారథి ముఖ్య అతిథి!! అటు తర్వాత విశాల గార్డెన్స్‌లో ఎంఎల్ఏ పార్థసారథికి ఘనసన్మానం చేసిన వకీల్‌సాబ్ మాట్లాడుతూ రాజకీయాల్లో కులం కాదు గుణం ముఖ్యమన్నారు. ఒక కేసులో వాల్మీకుల కోసం వారితో పాటు రిమాండ్ కు వెళ్లిన నిజమయిన వాల్మీకిని నేనే నంటూ హర్షధ్వానాల అందుకున్నారు బి.పురుషోత్తమ రెడ్డి. ఈ సన్మాన కార్యక్రమంలో ఒకరికొకరు "నేను లేక నీవు లేవు, నీవు లేక నేను లేను.." అనే రీతిలో వారిద్దరూ వాటేసుకుంటుంటే వారిద్దరి అన్యోతను, ప్రేమను చూసిన వారంతా వారిద్దరి మధ్య "ఎంత ఘాటు ప్రేమయో.." ఇక మనసంతా మీరే అనుకుంటూ ముక్కు మీద వేలేసుకున్నారు వచ్చిన జనం!! ఇది పచ్చి నిజం.

## వైసీపీ హయంలో చేసిన అప్పుల వల్ల

# ప్రతి కుటుంబంపై రూ.5లక్షల అప్పులభారం

◆ అప్పుల ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర వైపు పరుగులు పెట్టిస్తున్న సీ ఏం చంద్రబాబు ◆ పార్టీకి కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవుల్లో పెద్ద పీట

◆ పనిచేయని వారిని పక్కన పెడతాం

**అనంతపురం ఆగస్టు 13 నవభూమి బ్యూరో :**వైసీపీ ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీసుకొచ్చిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రంలోని ప్రతి కుటుంబం పై రూ.5లక్షల అప్పుల భారం గత వైసీపీ ప్రభుత్వం ఏపీ ప్రజలపై మోపారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అప్పుల ఆంధ్రప్రదేశ్ గా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నారని అన్నారు.ఆమడ గూరు మండలం మహమ్మదాబాద్ ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులు కమ్మల నరేష్ , డైరెక్టర్లుగా నరసింహులు, చంద్రశేఖర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ తోపాటు,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఆమడ గూరు మండలం మహమ్మదాబాద్ కు విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర కు ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి మండల ప్రజలు పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున కూటమి పార్టీల కార్యకర్తలు తరలివచ్చారు. ముందుగా మహమ్మదాబాద్ సర్కిల్ నుంచి చైతన్య రథం పై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,పాలకవర్గ సభ్యులు టిడిపి మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి తో జనసేన ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్,కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్,మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి , రాజారెడ్డి నంజప్ప,నాగేంద్ర రెడ్డి, భాస్కర్ ,రమణారెడ్డి ,కృష్ణారెడ్డి ,ఈశ్వర్ రెడ్డి ,రామాంజీ ,కుమార్ తో పాటు పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలతో పిఎసిఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే పార్టీలు తగిన గుర్తింపు ఇచ్చి ప్రభుత్వ పదవుల్లో పెద్ద పీట వేసినట్లు తెలిపారు. అందుకు ఉదాహరణ ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గ సభ్యులే నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోని అనేక సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో హయాంలో ప్రజలు ఎవరు ఆనందంగా లేరని గుర్తు చేశారు .జగన్ హయంలో అమలు చేసిన అన్ని పథకాల్లోను అవినీతి జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం పైన ఐదు లక్షల రూపాయలు దాకా అప్పులు భారాన్ని గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మోపాడని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితులనుంచి ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రతినెల ఒకటో తారీఖున 65 లక్షల కుటుంబాలకు 5000 కోట్లకు పైగా పెన్షన్ కోసం దేశంలోనే అత్యధిక రాష్ట్ర బడ్జెట్ ను దేశంలోనే ఏపీ పేద ప్రజల పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా తల్లికి వందనం గొప్ప పథకమని ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 8700 కోట్లు చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ 13వేలు కూటమి ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. దీపం పథకం ద్వారా ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ప్రతి ఏటా 20,000 సాయం కింద తొలివిడతగా రూ. 7000 ల చొప్పున రైతుల ఖాతాలో సుమారు 2347 వేల కోట్ల రూపాయలు పైగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 98% హామీలను నెరవేర్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గం రాష్ట్రంలో ఒక ప్రత్యేక మోడల్ అభివృద్ధి నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే పెద్ద ఎత్తున పెన్షన్ మంజూరు చేస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే ఆంధ్రప్రదేశ్ ఒకటే అన్నారు. తెలుగుదేశం పార్టీది పేదల పక్షపాత పార్టీ అని కొనియాడారు. ఐదు రూపాయలకే రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని పేదలకు మూడు పూటలా అందించాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 194 అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగ గుర్తించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కోరిన వెంటనే ప్రభుత్వం స్పందించి బాబా వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. అంతే కాకుండా స్వతంత్ర సమరయోధుడు వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు ప్రభుత్వం స్పందించి రాష్ట్ర పండుగ గుర్తించి ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజల సమస్యల కోసం అత్యంత కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని అందుకు ఎమ్మెల్యేకు ప్రజల తరపున మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా తాను రాత్రి పగలనకా ప్రజలకు సేవ చేస్తున్నానని వెల్లడించారు. నా ఊపిరి ఉన్నంతవరకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు.కొంత మంది టీడీపీ నాయకులు పార్టీకి ప్రజలకు , సేవలు అందించకుండా పదవులు, పనుల కోసం ముందువరుసలో ఉన్నారని అలాంటి వారిని ఖచ్చితంగా పక్కన పెట్టి తీరుతామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీకి పనిచేసిన వారికే పదవులు కట్టబెడతామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మద్దతుగా నిలిచిన అభ్యర్థులను గెలిపించి మూడు పార్టీల జెండా రెపరెపలాడేలా కార్యకర్తలు సైనికుల్లా విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏడిసి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ , రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. సహకార సొసైటీ అభివృద్ధికి రైతుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ప్రమాణస్వీకారం చేసిన కమ్మల నరేష్ ,డైరెక్టర్లు నరసింహులు, చంద్రశేఖర్ ల ను ఎమ్మెల్యే పల్లె సింధూర ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేక శాలువాతో సన్మానించి సత్కరించారు.కూటమి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల జెండా రెపరెపలాడేలా కార్యకర్తలు సైనికుల పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ కోన శివప్రసాద్ డైరెక్టర్లు నంజప్ప, కంచి సురేష్ మస్తానమ్మ, నిజాంఖాన్, ఆమడ గురు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి కూటమి పార్టీల నాయకులు మేకల ఈశ్వర్, రాజారెడ్డి ,రమణారెడ్డి, నాగేంద్ర రెడ్డి ,బోడెప్ప, శ్రీనివాసులు ,ఈశ్వర్ రెడ్డి భాస్కర్, రామాంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, కుమార్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు అనంతకు రానున్న వైసిపి అధినేత వైయస్ జగన్



**అనంతపురం. ఆగస్టు 13 నవభూమి:**మాజీ ముఖ్యమంత్రి వైసిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం నగరానికి గురువారం రానున్నారు. 14వ తేదీన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి వివాహ వేడుక జరుగునుంది. 14 న గురువారం నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఇందు రా జిఎంఆర్ జిఎంఆర్ మైదానంలో వివాహ వేడుక జరుగుతోంది. వివాహ వేడుకకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నూతన విచ్చేసి వధూవరులను ఆశీర్వదించనున్నారు. పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉదయం 9:30 గంటలకు తాడేపల్లి నుంచి ఆయన నివాసం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి ఉదయం 9:35 గంటలకు హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు. ఉదయం 11:30 గంటలకు హెలిక్యాప్టర్ ద్వారా అనంతపురం నగరానికి చేరుకుంటారు. ఉదయం 11:45కు జిఎంఆర్ గ్రౌండ్స్ కు చేరుకొని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు ప్రణయ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. మధ్యాహ్నం 1 గంట వరకు నగరంలోని పెళ్లి వేడుకల్లో సమయాన్ని గడపనున్నారు. మధ్యాహ్నం 1 గంట తర్వాత అనంతపురం నుంచి హెలికాప్టర్లో బయలుదేరి బెంగళూరులోని యలహంక కు వెళ్తారు. అక్కడ నుంచి బై రోడ్డు ద్వారా తన నివాసానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేరుకుంటున్నట్లు పోలీస్ వర్గాల ద్వారా వివరాలు తెలిసాయి.

# ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఖాళీ ఉన్న సీట్లు కొరకు దరఖాస్తు చేసుకోండి

**ప్రిన్సిపాల్ పి. వేతన స్వామి**

**మద్దిపాడు నవభూమి న్యూస్ :** మండల కేంద్రమైన మద్దిపాడు జోహార్ నవోదయ విద్యాలయం కృష్ణాపురం నందు ఇంటర్మీడియట్ మొదటి సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రతి ఒక్క విద్యార్థులు దరఖాస్తు ఈనెల 20వ తేదీ లోపల చేసుకోవాలని ప్రతి ఒక్క విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఓ ప్రకటనలో తెలియజేశారు

# నవభూమి

www.navabhoomi.in

8 విజయవాడ
గురువారం
14 ఆగస్టు,2025


## రాజోలు ఎంపీపీగా కడలి శ్రీదుర్గ



**రాజోలు-నవభూమి:** రాజోలు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలుగా పొన్నమండ-2 ఎంపీటీసీ కడలి శ్రీదుర్గ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా పి.బొజ్జిరాజు బుధవారం ప్రకటించారు. రాజోలు ఎంపీపీ కేతా శ్రీను ఆకస్మిక మృతితో రాజోలు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుని స్థానానికి ఖాళీ ఏర్పడినందున రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎన్నికల అబ్జర్వర్ టి.నిషాంతి పర్యవేక్షణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 19 ఎంపీటీసీలకుగాను టీడీపీ 7, జనసేన 5, స్వతంత్ర 2, వైసీపీ 5 మంది ఎంపీటీసీలు ఉన్నారు. వైసీపీకి చెందిన ఎంపీటీసీలు ఎన్నికల్లో పాల్గొనకుండా గైర్హాజరయ్యారు. కోరం పూర్తి అవడంతో ఎన్నికల ప్రక్రియ ఎన్నికల అధికారి బొజ్జిరాజు ప్రారంభించారు. ఎంపీపీ అభ్యర్థిగా పొన్నమండ-2 ఎంపీటీసీ కడలి శ్రీదుర్గ ఒక్కరే నామినేషన్ వేయడంతో వైస్ఎంపీపీ యింటిపల్లి ఆనందరాజు బలపరిచారు. పొన్నమండ-2 ఎంపీటీసీ శ్రీదుర్గ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి బొజ్జిరాజు ప్రకటించారు. నూతన ఎంపీపీగా ఎన్నికైన శ్రీదుర్గకు నియామక పత్రాన్ని అందజేసి ఎన్నికల అధికారి బొజ్జిరాజు ప్రమాణం చేయించారు. నూతనంగా ఎన్నికైన శ్రీదుర్గను రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంలకు రాజోలు ఎంపీపీ కడలి శ్రీదుర్గ కృతజ్ఞతలు తెలిపారు. దివంగత ఎంపీపీ కేతా శ్రీను చిత్రపటానికి ఆమె పూలమాలలువేసి నివాళులర్పించారు. ఎంపీపీగా ఎన్నికైన శ్రీదుర్గకు గోదావరి సెంట్రల్‌డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాజోలు నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు బికెల రామ్మోహనరావు, చాగంటి స్వామి, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ, వైఎస్ఎంపీపీలు పొలమూరి శ్యామ్‌బాబు, యింటిపల్లి ఆనందరాజు, మంగెన నాని, అడబాల విజయ్, మొల్లేటి శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## భారీ వర్షాలు దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో సహాయక చర్యలు ముమ్మరం చేసిన కమిషనర్





**బాపట్ల – నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు దృష్ట్యా పట్టణంలోని అన్ని లోతట్టు ప్రాంతాల లో నీళ్లు నిలిచి ఉండడంతో పాటు కొన్ని ప్రాంతాల లో వర్షపు నీరు ప్రజలు గ్రహాల చుట్టూ నిలిచిపోవడం వల్లన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ కమిషనర్ జి . రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని సహాయక చర్యలు చేయవలసినదిగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి ని ఆదేశించారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశాలను మేరకు పట్టణంలోని అన్ని వార్డుల లో పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఇంజనీర్ ప్రజారోగ్య విభాగ అధికారులకు సూచించారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలోని డ్రైనేజీలలో ఉన్న మట్టి పూడికలు తొలగింపు చేపట్టారు. ఎక్కడ కూడా రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా జె.సి.బి సాయంతో మళ్లింపు ఏర్పాటు చేశారు.లోతట్టు ప్రాంతాలైన 2 వ వార్డు రామకృష్ణాపురం , 7 వార్డు వెన్నెలకంటి నగర్,శారదాపురి కాలనీ లో మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి నీటి మళ్ళింపు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. శారదాపూరి కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర వద్ద కాలువ నుండి నీరు జనావాసాల మధ్య చేరుకొనే అవకాశం ఉన్నందున నీరు రాకుండా బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్ తో అడ్డుకట్ట వేశారు. అలాగే రైలుపేట లోని వీధుల లో వర్షపు నీరు నిలిచిపోయిన కారణంగా గల్పర్ యంత్రం ద్వారా నీటిని తొలగించారు.నీరు నిలిచిన ప్రదేశాల లో యాంటీ లార్వాల్ పిచికారి నిర్వహించారు, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగ్గింగ్ చేపట్టాలని ఆదేశించారు.వర్షాభావ పరిస్థితిలో దృష్ట్యా ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగ సిబ్బంది అందరూ కూడాను అప్రమత్తంగా ఉండి వార్డులను లో పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని,ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన యెడల కమిషనర్ దృష్టికి వెంటనే తీసుకొని రావాలని అన్నారు. ఎటువంటి అత్యవసర సమయాల్లోనైనా కమిషనర్ కి అందుబాటులో ఉండి సమాచారం అందించాలని అన్నారు. ఇలాంటి సమయాలలో విధులను ఎటువంటి అలసత్వం వహిస్తే క్రమశిక్షణా చర్యలకు వెనుకాడేది లేదని మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ్ రెడ్డి సిబ్బందికి సూచించారు. రోజు వారి పర్యటన లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.ఎస్ కృష్ణారెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్ , సి.హెచ్ కరుణా , పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పోలీసులు చట్టం ప్రకారం పనిచేయాలి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**అనంతపురం ఆగస్టు 13 నవభూమి:** పోలీసు వ్యవస్థ చట్టప్రకారం పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. అనంతపురంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏపీలో ఆరుగురు పోలీసు ఉన్నతాధికారులు సస్పెండ్ అయ్యారని, కొందరు కేసులలో ఇరుక్కుని జైలుకు వెళ్లారని, అధికారంలో ఉన్నవారికి ఊడిగం చేయడం వల్లనే వారికి ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. 'మేము మళ్లీ అధికారంలోకి వస్తాం. అందరికీ వడ్డీతో చెల్లిస్తాం' అని జగన్ అప్పుడే బెదిరిస్తున్నారని విమర్శించారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల తీరుపై ఆయన మాట్లాడుతూ.... జగన్ అధికారంలో ఉన్న సమయంలో స్థానిక ఎన్నికల్లో ఎవరూ పోటీ ఉండకూడదని అనేక అరాచకాలు సృష్టించారని పేర్కొన్నారు. ఇప్పుడు టీడీపీ కూటమి సర్కారు పులివెందుల ఎన్నికలలో అదే పంథాను కొనసాగించిందని ఆరోపించారు. కాగా, ఇంటర్ ఇతర రాష్ట్రాల్లో చదివితే నాన్ లోకల్ కింద పరిగణించడం అన్యాయమని, ఈ అంశంపై ఈ నెల 17న మంత్రి లోకేశ్‌ను మరోసారి కలుస్తామని తెలిపారు.

## ఆగస్టు 15న ప్రత్యేక గ్రామసభలు

**అమరావతి-నవభూమి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 15వ తేదీన గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలని కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ అన్నీ రాష్ట్రాలకు లేఖలు రాసింది. పీఎం-సూర్యఘర్, పీఎం-కుసుమ లాంటి పథకాలతో సంప్రదాయేతర ఇంధన వనరులను సద్వినియోగం చేసుకునేలా గ్రామ పంచాయతీలు ప్రజలను ప్రోత్సహించాలని, గ్రామాల్లో వదిలేసిన పశు వులకు మేత, షెడ్లు కల్పించేలా పంచాయతీలు చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధించి 9 అంశాలపై డేటా సేకరించే అంశంపై గ్రామ పంచాయతీలు ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు.

## అక్టోబరు 7న పైడిమాంబ సిరిమానోత్సవం

**విజయనగరం-నవభూమి:** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం, విజయనగరంలో కొలువైన పైడిమాంబ సిరిమానోత్సవం అక్టోబరు 7న నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శిరీష, పూజారి బంటుపల్లి వెంకటరమణ తెలిపారు. దేవస్థానం కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు.

### మాదక ద్రవ్యాలు రవాణా చేసినా,విక్రయించిన,సేవించినా

# కఠిన చర్యలు తీసుకుంటాం







**బాపట్ల - నవభూమి :** మాదక ద్రవ్యాలు రవాణా చేసినా,విక్రయించిన,సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు.రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ సూచనలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఉన్నత పాఠశాలలు,కళాశాలల్లో జిల్లా పోలీస్ అధికారులు బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమాలలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించి,వారిచే మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా విద్యార్థులను,యువతను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సమస్యగా మారిందన్నారు.వాటికి ఆకర్షితులవుతున్న వారిలో ఎక్కువ శాతం మంది యువత, విద్యార్థులే ఉన్నారన్నారు.ఒక్కసారి మాదకద్రవ్యాలు సేవిస్తే ఏమికాదులే అనే ఆలోచన దోరణిలో ఉండి,వాటిని ఆస్వాదించేందుకు మొదలయ్యే మాదకద్రవ్యాల వినియోగం తుదకు వాటికి బానిసలుగా మారే స్థితికి చేర్చుతుందన్నారు.ఒక్కసారి వాటికి బానిసలుగా మారినవారు వాటిని పొందేందుకు దొంగతనాలు,ఇతర నేరాలకు పాల్పడి వారి ఉజ్వల భవిషత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు.మాదకద్రవ్యాల వాడకం వలన మెదడుపై,మానసిక ఆరోగ్యం,అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.మాదకద్రవ్యాల విక్రయం,అక్రమరవాణా,వినియోగం చట్టప్రకారం నేరమన్నారు.ఈ చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దేశ భవిషత్తు యువత,విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని,విద్యార్థుల ఉజ్వల భవిషత్తును దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బాపట్ల ఈగల్ సెల్,జిల్లా పోలీస్ అధికారులు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.కావున యువత మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని,ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోవాలన్నారు.తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఎవరైన మాదకద్రవ్యాలకు బానిసల్కె ఉంటే,వారిని ఆ ఉబిలోనుండి బయటకు తీసుకు వచ్చేందుకు పోలీస్ శాఖ సహాయం చేస్తుందని తెలిపారు. గంజాయి,ఇతర మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నా,వినియోగిస్తున్నా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు కాల్ చేసి తెలియజేయాలన్నారు.సమాచారాన్ని ఇచ్చిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచుతామన్నారు.

### ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపుకు అనుమతిస్తూ,

# 2 వర్గాల ఆమోదంతో పనులు చేపట్టాలి







**బాపట్ల - నవభూమి :** ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపుకు అనుమతిస్తూ,రెండు వర్గాల ఆమోదంతో పనులు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మత్స్య శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు.బుధవారం,స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపు పరిష్కార దిశగా ల్కెన్ డిపార్ట్మెంటుతో,రైతు,మత్స్యశాఖ సంఘ సభ్యులతో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం మాలకొండయ్య,జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రొంపేరు కాలువ నుండి వరద నీటిని సముద్రంలోని పంపేందుకు కుడి ఎడమ కాలువలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.కుడి కాలువ వేటపాలెం స్ట్రైట్ కట్టుగా,ఎడమ కాలువ ఈపురుపాలెం స్ట్రైట్ కట్టుగా పిలువబడుతుందన్నారు.ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ పనులు 1969,1971 దశకంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ అనే దానిని పొలాలలోని కాలువ నీళ్లను సముద్రంలోనికి పంపడం కోసం ఉద్దేశించబడి నిర్మించబడిరదని ఆయన తెలిపారు.ఆ ఉద్దేశంతోనే పట్టా పొలాలను ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా కొనుగోలు చేసి రైతులకు డబ్బు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు.పొలాలు ముంపుకి గురికాకుండా ఉండే ఉద్దేశంతో నిర్మించడం జరిగిందన్నారు.ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ అయినప్పటికీ అందులో మత్స్యకారులు బోట్లు రాకపోకలు చేస్తు చేపలు పట్టుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.కొంతమంది రైతులు లాభాపేక్ష కొరకు రొయ్యల,చేపల సాగుకు ఉప్పునీరు,మంచినీరు కొరకు కాలువలు తవ్వగా అది మత్స్యకారులకు ఉపయోగకరంగా మారిందన్నారు. అక్కడ భూములు విలువ లేకపోవడం వలన దాన్ని ఎవరు పట్టించుకోలేదన్నారు.ఇప్పుడు భూమి రేట్లు పెరిగినందున,ఆ ప్రాంతంలో టూరిజం పెరగటం వలన ఇప్పుడు ఈ సమస్య తలెత్తిందన్నారు.స్ట్రైట్ కట్ నిర్మాణంలో రైతు యొక్క 49 సెంట్లు భూమి కొట్టుకుపోయిందని తెలిపారు. అందులో కొంత పట్టా భూమి,డీకే భూమి ఉందన్నారు.డ్రైనేజీ శాఖ వారు కాలువ వారిదని,దానిని వంపు తిప్పడానికి వీలు లేదని తెలిపారన్నారు. ఈపుడుపాలెం స్ట్రైట్ కట్ కాలువ పై అడవి పాలెంలోని 7 గ్రామాలు,వాడరేవులోని 6 గ్రామాలు,593 బోట్లతో 1126 మంది సొసైటీ సభ్యులు, 13 గ్రామాలు, 1303 మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని ఆయన తెలిపారు.ఏ విషయంలో అయినా సమస్యలు వస్తుంటాయని, వాటిని పరిష్కరించుకుంటూ ముందుకుపోవాలని తెలిపారు.దీనికి పరిష్కారంలో రైతులను,మత్స్యకాలను దృష్టిలో పెట్టుకొని జెట్టి నిర్మాణానికి అనుమతి ఇస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు.రాటిఫికేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామన్నారు.ప్రభుత్వం నుండి డబ్బు తెప్పించడానికి ఈరోజు నుండే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.కొంతమేర వంపు పనులు చేపట్టడానికి బుధవారంన సమ్మతి తెలుపవలసిందిగా స్థలం కోల్పోయిన రైతుని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి కోరగా,ఆ రైతు దానికి సమ్మతించినట్లు ఆయన తెలిపారు.బుధవారం నుండి మత్స్యశాఖ పడవల రాకపోకలకు చర్యలు తీసుకోవాలని,స్థలం కొరకు ప్రతిపాదనలతో పాటు,మత్స్య శాఖ నుండి డబ్బులు రైతు ఖాతాలో జమ చేయుటకు చర్యలు తీసుకోవాలని,జట్టి నిర్మాణానికి శంకుస్థాపన చేసి జట్టి నిర్మాణం చేపట్టాలని,రిట్కెనింగ్‌కు ప్రతిపాదనలు పంపాలని ఆయన మత్స్యశాఖ అధికారికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ ద్వారా మత్స్యకారులు వారి జీవనోపాధిని కొనసాగించటానికి హక్కు ఉండే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.రైతులు కూడా ఎక్కడా ఇబ్బంది పడకుండా ఎక్కడ్కెతే అలలు ఎక్కువగా వస్తాయో అక్కడ సముద్రంలో నేరుగా కాకుండా వంపు తీసుకొని వెళ్లే విధంగా రైతుకు డబ్బు చెల్లించి స్థలాన్ని విక్రయించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎం మాలకొండయ్య మాట్లాడుతూ ప్రజల మధ్య వైవిధ్యాలు, సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరపై ఉందన్నారు.ఏ ఒక వర్గానికి మంచి, మేలు చేయాలనే ఉద్దేశం లేదన్నారు.ఎవరి సమస్యలను వారు వివరించారని, ఇరువర్గాలు ఒక నిర్ణయానికి రావాలని, ఎవరికి నష్టం కలకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి మాట్లాడుతూ మత్స్యకారుల కోరిక మేరకు గతంలో వారిపై పెట్టిన కేసులను రద్దు చేశామని ఆయన తెలిపారు.ప్రభుత్వం ఇరువర్గాల మధ్య సమస్యను పరిష్కరించడానికి కొంత సమయం పడుతుందని,ఈ సమస్య రెండు మూడు రోజుల్లో పరిష్కారం అయ్యేది కాదని,ఇందుకు సంయమనం పాటించాలన్నారు.ఏమైనా సమస్యలు ఏర్పడితే లా అండ్ ఆర్డర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.సమస్యలు ఉంటే నేరుగా వారి దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్,మత్స్యశాఖ డిడి గాలి దేవుడు,డ్రైనేజీ ఎస్సీ మురళీకృష్ణ, సర్వే శాఖ ఏడి కనకరాజు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాఘవరెడ్డి,బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా,చీరాల ఆర్డీవో చంద్రశేఖర్,బాపట్ల ఎమ్మార్వో సలీమా,చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ,మత్స్య శాఖ కమిటీ సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి పేరుతో రూ.49.72 లక్షల మోసం



**విశాఖపట్నం-నవభూమి:** ఫేస్‌బుక్‌లో పరిచయం పెంచుకుని పెట్టుబడి పేరుతో విశాఖపట్నానికి చెందిన రిటైర్డు ప్రొఫెసర్ నుంచి రూ.49 లక్షలు దోచుకున్న కేసులో సైబర్ క్రైమ్ పోలీసులు ఢిల్లీలో ఓ యువకుడిని అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని ఎంవీపీ కాలనీలో నివాసం ఉంటున్న రిటైర్డు ప్రొఫెసర్ (73)కు ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయిన నిందితుడు పెట్టుబడుల పేరుతో సుమారు రూ.49.72 లక్షలు కొట్టేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నొయిడా సెక్టార్-16కు చెందిన సతీష్ కుమార్‌ను నిందితుడిగా గుర్తించి ఢిల్లీలో అరెస్టు చేశారు. అతను 2020లో డిగ్రీ పూర్తిచేసి, పలు ఉద్యోగాలు చేశాడు. నోయిడాలోని వరల్డ్ ట్రేడ్ టవర్స్‌లో రిలేషన్ షిప్ మేనేజర్‌గా పనిచేశాడు. ఆ తరువాత కశ్యప్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో పండ్ల వ్యాపారాన్ని ప్రారంభించి, దివాలా తీశాడు. అయితే సంస్థ పేరు మీద తెరిచిన బ్యాంకు ఖాతాలను యాక్టివ్‌గా ఉంచాడు. కొంతమందితో ఫేస్‌బుక్‌లో పరిచయాలు పెంచుకుని, వారి బ్యాంకు ఖాతాలను సైబర్ యాక్టివిటీసకి వాడుకుంటూ పది శాతం కమీషన్ ఇచ్చేవాడు. అతని బ్యాంకు ఖాతాలను కూడా సైబర్ నేరస్థులకు అందించి, మోసాలకు సహకరించినట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడి నుంచి ఖరీదైన మొబైల్, ల్యాప్‌టాపను స్వాధీనం చేసుకున్నారు.

## కృష్ణానది వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉన్నాం





**బాపట్ల - నవభూమి :** కృష్ణా నది వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు.పర్యావరణ విపత్తుల నిర్వహణపై హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, సిసిఎల్ఏ కమిషనర్ జయలక్ష్మి బుధవారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. కృష్ణానదిలోకి వరద నీరు చేరుతుందని, ప్రకాశం బ్యారేజ్ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తుందని, భారీ వర్షాలు హెచ్చరిక నేపథ్యంలో నది పరివాహక ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ నష్టం జరగరాదని, పశు మరణాలు లేకుండా కలెక్టర్లు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి హెచ్చరికలు చేయాలన్నారు. పునరావాస కేంద్రాలు గుర్తించి ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. భారీ వర్షాల సమాచారంతో సముద్రంలోకి మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశామని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జిల్లాలో పరిస్థితిపై రాష్ట్ర హోం శాఖ మంత్రికి వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. సముద్రంలోకి మత్స్యకారులను వేటకు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. వరద విపత్తును ఎదుర్కోవడానికి నెల రోజుల నుంచి సమావేశాలతో సూక్ష్మ ప్రణాళిక రూపొందించి, అన్ని చర్యలకు సిద్ధంగా ఉన్నామన్నారు. గతేడాది అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తుగా అధికారులకు అవగాహన, శిక్షణలను ఇచ్చామన్నారు. మంగళవారం నాటికి బాపట్ల జిల్లాలో 80 మిల్లీమీటర్ల వర్షపాతం (లిఅనగా 8 సెంటీమీటర్లులి) నమోదయిందని, వర్షాలతో 50 వేల ఎకరాలు నీట మునిగాయన్నారు. బుధవారం రాత్రికి నాలుగు లక్షల క్యూసెక్కుల వరదనీరు కృష్ణానది నుంచి సముద్రంలోకి చేరుతుందన్నారు. అంతకుమించితే కొల్లూరు మండలంలోని మూడు గ్రామాలకు సంబంధాలు తెగిపోతాయన్నారు. రహదారులు నీట మునుగుతాయన్నారు. ఆ మూడు గ్రామాలలో 6వేల మంది జనాభా ఉండగా, అందులో 750 మంది వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు. వారిని తరలించడానికి వాహనాలు, బోట్లు సిద్ధం చేశామన్నారు. కృష్ణానది లంక గ్రామాల ప్రజలను యుద్ధ ప్రాతిపదికన బయటకు తరలించేందుకు ప్రణాళికతో సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. 21వ తేదీ నాటికి 7 లక్షల క్యూసెక్కులకు మించి వరద నీరు వస్తుందని రివర్ కన్సర్వేటర్ నుంచి అంచనాలు వేసినట్లు తెలిపారు. ఆ ప్రకారమే వరద వస్తే 13 నివాస ప్రాంతాలు, 30 వేల జనాభా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కనీసం 11 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందన్నారు. ఇందుకొరకు రేపల్లె ప్రాంతంలో వాహనాలు, బోట్లు సిద్ధంగా ఉంచామన్నారు. సహాయక చర్యలకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచామన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వైద్య సదుపాయాలు, తదితరమైనవి ఏర్పాట్లు చేయడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. ఒక సచివాలయం పరిధిలో 25 మంది ఉద్యోగులను, ఇద్దరు మండల స్థాయి అధికారులను అక్కడ విధులలో ఉంచేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. ప్రస్తుతం ఎస్ డి ఆర్ఎఫ్ బృందాలను కొల్లూరులో ఉంచడానికి చర్యలు తీసుకున్నామని మంత్రికి వివరించారు. ఏర్పాట్ల కొరకు ముందస్తుగా కొంత నిధులు అవసరమని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి దేవికను పరామర్శించిన గాదె మధుసూదన్ రెడ్డి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కారంచేడు నివాసి బీసీ నేత దివ్యాంగురాలు పొదిలి దేవికను పర్చూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా గాదె మధుసూదన్ రెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దివ్యాంగురాలు అయినా పొదిలి దేవికపై ఇంత దారుణంగా దాడి చేయటం అమానుషమని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా పోలీసులు ఆమెకు న్యాయం జరిపించాలని అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా లీగల్ గా దేవిక కు న్యాయం జరిగే వరకు మేమంతా అండగా ఉంటామని గాదె మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య, రజకుల సంఘ రాష్ట్ర నాయకులు మల్లేశ్వరావు , బాపట్ల జిల్లా వైయస్సార్ పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు గవిని శ్రీనివాసరావు యాదవ్, కారంచేడు వైసీపీ మండల అధ్యక్షులు జువ్వా శివరాం ప్రసాద్, స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రెటరీ ఉప్పలపాటి అనిల్ చౌదరి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మొగలీ నాగేశ్వరరావు, స్టేట్ సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రెటరీ బట్టు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

